# రాధ

బి. పి. కరుణాకర్

స్త్రీ హృదయము లోతులు తెలుసుకోడం స్త్రీని సృష్టించిన ఆ బ్రహ్మదేవుడికే సాధ్యము కాదంటారు. అది నిజమయినా కాకపోయినా, విచిత్రమైన స్త్రీ మనస్తత్వము అనేకమంది కథా రచయితలకు కథావస్తువయింది. ఈ కథలో స్త్రీ యైన రాధ మనస్తత్వాన్ని రచయిత ఎల్లా రూపొందించారో చదివిచూడండి.

టికెట్ తీసుకుని ప్లాట్ ఫారమ్ మీదకు వచ్చేసరికే ట్రైన్ కదిలింది. ఒక పెట్లో ఎక్కి తీరా గమనించే సరికి ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ లోకి ఎక్కానని తెలుసుకున్నాను. లోపల ఒకావిడ కూర్చుంది. చేతిలో ఏదో మేగజైన్ వుంది. మేగజైన్ నుంచి దృష్టి నా వైపు సారించి నన్ను, నా దుస్తులను పరీక్షించి కొద్దిగా కష్టంగా చూసింది.

"క్షమించండి. ట్రైన్ నేను వచ్చేసరికే బైలుదేరింది. పక్క స్టేషన్‌లో దిగిపోతాను." అన్నాను.

ఆమె ఏమీ మాట్లాడ లేదు.

ట్రైన్ ఊరి సరిహద్దులు దాటింది. జేబు లోంచి సిగరెట్ తీసి వెలిగించాను. ఆమె వైపు చూశాను. ఆమె కళ్ళు నన్ను మేగజైన్ మీదుగా పరీక్షిస్తున్నాయి.

ఆ కళ్ళు... నాకు బాగా గుర్తు!

ఎక్కడో...ఎప్పుడో ఆమెను చూసినట్టు గుర్తు

ట్రైన్ స్పీడుగా పోతోంది. చెట్లూ చేమలు వెనక్కు పరుగెడుతున్నాయి.

రాధ !

రాధను వెంకట్రావుతో, వాళ్ళింటికి వెళ్ళినప్పుడు చూడటం తటస్థించింది. ఆ తొలి చూపులోనే రాధ నవ యౌవ్వన సౌందర్యం నన్ను బందీకృతుణ్ని చేసింది. ఆ సుందర ముగ్ధ మనోహర విగ్రహం యిప్పటికీ చిన్న బోలేదు. ఆమె హృదయం అప్పుడింత గంభీరమా? ఏమో! అసలు రాధకు హృదయం లేదు. నేనెప్పుడు ప్రేమ గీతికలు ఆలాపించ లేదు. ఇది నా గతించిన విరహవేదనా కాదు. కల, పీడ కల—అంతే!

వెంకట్రావు నేను కలసి బి.యస్.సి. చదువు కున్నాము. అప్పట్లో వెంకట్రావు మంచి మార్కులు తెచ్చుకోవడం, మంచి నడత నన్ను మరింత ఆకర్షించాయి. అతని మీద నాకు మంచి సదభిప్రాయం వుండేది. అదే మా యిద్దరిని సన్నిహితం చేసింది. నేనంటే అతనికి గౌరవం. నేను తరచు వాళ్ళింటికి వెళ్ళేవాణ్ని. అతను అప్పట్లో చాలా పెద్ద పుస్తకాలు రిఫర్ చేసేవాడు. నాకు ఆ పుస్తకాలు తను ప్రిపేర్ చేసిన యస్సేలు యిచ్చేవాడు. నా దిన చర్యలో చాలా భాగం అతనింట్లోనే గడచి పోయేది.

కృషి చేసాను. కష్టపడ్డాను ఫలితంగా కథలు వ్రాయగలిగే శక్తి సంపాదించాను. నా కథలు చిన్న పత్రికల్లో ప్రచురిత మయ్యేవి.

ఒకరోజు రాధ అడిగింది: "మీరు కథలు వ్రాస్తారా?" అని.

"ఎవరన్నారు?"

"వెంకట్రావ్ అన్నయ్య"

"ఏదో"

"మీకథలు ల్ షైచేశారా? చేస్తే నాకివ్వండి. చదివి యిస్తాను."

రాధ నాకథలు చదివేది. నన్ను అభినందించేది.

కానీ —

రాధలో అవ్యక్తభావం - ఏదో నాలో చిగురించిన ఆశలకు కారణమైంది. ఆ భావాన్వేషణ నిరంతరాన్వేషణగా నాటికీ నేటికీ అవ్యక్తంగానే వుండిపోయింది.

ఎన్ని రాత్రుళ్ళు రాధ గురించి ఆలోచిస్తూ గడిపానో, ఎలా గడిపానో నాకే తెలియదు. ఒక్కొక్కసారి నాలో ఎవరో అంటుండే వారు: 'రాధఅంటే నీకెందుకంతపిచ్చిభ్రమ ఆవిడంటే ఎందుకంత వ్యామోహం. స్త్రీకి హృదయముండదు, ప్రేమించడం చాతకాదు. ప్రేమలో చిక్కుకోకు నీమీద ఎంతమంది ఆశపెట్టుకున్నారో చూడు. నేను నీ నెంబర్ ఫస్ట్‌క్లాస్ లిస్ట్‌లో చూడాలి, నువ్వు హోదాలో వుంటే రాధలు కోటిమంది నీకోసం వస్తారు.' అని

వర్తమానం గతంలో దాక్కుంది. నాకోరిక ఒకటి నెర వేరింది; నేను ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాను. రాధవిషయంలో మటుకు నాకోరిక తీరని కోరికగావే వుండిపోయింది.

నాకు అపుళ్ళోనే డిమాన్‌స్ట్రేటర్‌గా ఉద్యోగం దొరికింది. వెంకట్రావ్ యం. యస్. సి చదవడానికి సాగర్ వెళ్ళిపోయాడు. అదృష్టవంతుడు అతన్ని చదివించే వాళ్ళున్నారు. నాకెవరున్నారు? దౌర్భాగ్యుణ్ణి! ఆ దౌర్భాగ్యతనంలో రాధను నా జీవిత సహచర్యానికి నేను కోరడం ఎంత తెలివి తక్కువతనం! అందని పండుకు ఎందు కాశించానో నాకిప్పటికీ అర్థంకాదు. వెంకట్రావు లేకపోయినా వాళ్ళింటికి అప్పుడూ వెళ్ళి వస్తుండే వాణ్ణి - అలా రాధకు మరీ సన్నిహితుణ్ణయ్యాను.

రాధ నిండుకుండ. చక్కనిది. చెప్పాలంటే డబ్బు ఆస్తికి వారసురాలు. కొద్దో గొప్పో చదువుకున్నది.

రాధను నేను ప్రేమిస్తున్నానని ఎవరికి తెలుస్తుంది? ఎవరికి చెప్పాలనేది? నా గాలి మేడల గురించి వాళ్ళ యింట్లో ఎవరకు తెలియదు. చెప్పకుండా తెలుసుకోనేటంత అధునికులూ కాదు. అందరి ఆడపిల్లల తండ్రుల్లాగే

(తరువాయి 14 వ పేజీ)

## ★ రా ధ ★

(11 వ పేజీ తరువాయి)

రాధకు వాళ్ళ నాయన సంబంధంకోరకు వెతక సాగారు. ఇది విని నా హృదయం కల్లోల మైంది.

రాధ దగ్గరకు వెళ్ళి 'నేను విన్న మాట ఎంత వరకు సత్యం?'

'ఏం మాట'

'నీ పెళ్ళి ప్రయత్నాలు జరుగుతున్నాయట.'

రాధ నవ్వి వూరుకుంది

'రాధా! నువ్వు స్వార్థపరురాలివి. నా హృదయం తెలిసి పాషాణంగా ప్రవర్తించకు.' అన్నాను.

రాధ జవాబేమీ చెప్పలేదు. తల వంచుకుంది.

'రాధ! ఒక్కటి మటుకు గుర్తుంచుకో. నువ్వు లేనిదే జీవితం నాకు లేదు. ఆనందం అంతకంటే లేదు.'

రాధ ఒక్కసారి నా కళ్ళల్లోకి చూసి తల దించుకుంది,

'ఒక్క మాట అడుగుతాను.'

'అడగండి'

'నేనంటే నీకిష్టం లేదా?

రాధ ఏమీ జవాబు చెప్పలేదు.

'చెప్పు రాధా! నేనేమనుకోను.'

'ప్రేమా, పెళ్ళి అన్నీ వట్టి ఖబుర్లు. ఎలాగా ఒకరితో ఒకరు బ్రతికున్నంత కాలమూ బ్రతకదల్చుకున్నప్పుడు ఆ మనిషి ఎవరైతేనేం?' అన్నది.

నా హృదయం వణికి పోయింది.

'ఒక్కటి రాధా! నేను నీ మీద మమత పెంచుకున్నాను. అంతే!' అన్నాను.

గాలి దుమారంలా దూసుకుని ఆనాడు వాళ్ళ యిల్లు వదలి వెళ్ళిపోయాను ఇంకేం చేయ గలను? ప్రేమించిన రాధకు దూరమై బ్రతకడం ఎలాగని?

కాని

రాధ కివేం పట్టి నట్టుంది. రాధ స్వార్థపరురాలు. రాధకు ప్రేమించడం చేతకాదు. మేమిద్దరము పెళ్ళిచేసుకోవాలంటే చాల కష్టపడాలి. వాస్తవిక జీవితంలో ప్రేమ రాధకు హాస్యాస్పదంగా కనిపిస్తే రాధ నిజంగా స్వార్థ పరురాలు. హృదయ విహీన చేతకానిది.

ఈదురుగాలిలా వెళ్ళిపోయిన నాది ప్రథమ కోపం అది తర్వాత తెలుసుకుని ప్రయోజనం శూన్యం.

సెలవులకు వెంకట్రావు వచ్చాడు. నన్ను వాళ్ళింటికి రమ్మన్నాడు. ఈ సంగతంతా వెంకట్రావుకు తెలియదు. ప్రేమతో గౌరవించిన స్నేహితుని కోరికను కాదనలేక పోయాను.

రాధ కనిపించింది. చిక్కిశల్యంలా ఉన్న నన్ను చూసి «బావున్నారా» అంది.

«మీదయవల్ల»

«ఏమిటలా చిక్కిపోయారు.»

నేనేం మాట్లాడలేదు.

«నేనంటే కోపమా?»

«నాకెందుకు? మీరెవరు? మీమీద కోపం రావడానికి?» అన్నాను.

అంతలో వెంకట్రావు వచ్చాడు అక్కడకి.

«రాధా! చూడు మనవాడు ఎలా చిక్కిపోయాడో - ఎవరికోరకో బెంగ పెట్టుకున్నాడో» నవ్వుతూ అన్నాడు వెంకట్రావు

రాధకూడా నవ్వుతూ «అవును అలానే వుంది' అంది.

రాధ సమాధానం విన్న నాహృదయం వెయ్యి ప్రక్కలైంది. అవి ఏరుకుని ఏకం చేసుకుంటున్నప్పుడు రాధవచ్చి,

«ఇప్పుడు మీరు కథలు వ్రాయడంలేదా?» అడిగింది.

ఈప్రశ్న నన్ను చాలా వెనకకు తీసుకుపోయింది. ఆమె కాటుక కనుల క్రీగంటి చూపుల కోసం చల్లని వెన్నెల్లో కలవరించే రోజుల్లోకి లాక్కుపోయిందా ప్రశ్న. ప్రక్కన వెంకట్రావు లేకుంటే నాజవాబు ఏవిధంగా ఉండేదో!

"లేదు" అన్నాను.

«ఎందుకు?»

అందుకు సమాధానం ఏకాంతంగా చెప్పాను: «రాధా! నేనొకప్పుడు నీకోసం కథలు వ్రాసేవాడిని. నేనిప్పుడు ఎవరికోసమూ వ్రాయను.»

రాధ చాల సేపటివరకూ మౌనంగా ఉండిపోయింది.

«తిరిగి నాకోసం వ్రాయడానికెందుకు ప్రయత్నించరు?- కనీసం నాకోరకేనా వ్రాయరా.» అంది.

ఆ అర్థకలో ఆజ్ఞాపన వుంది. — ఇలా రాధ తిరిగి నన్ను అడిగే అవకాశం నా జీవితంలో కలుగుతుందని నేను ఏనాడూ అనుకోలేదు. ఆకోరికలో 'నా మనస్సునూ, నీ శరీరాన్ని పెనవేసుకు పోవాలే' అనే భావన తట్టింది. ఎంతటి సదవకాశానికి పాత్రుణ్ణి కాగలిగాను.—అని నాలో నేను గర్వించాను.

నాలోని మోళ్ళు ఒక్కసారి చివురించాయి. మనసులోని మల్లెలు విచ్చాయి. పుష్పించాయి. నాలో నూతన ఉత్సాహం ఒక్కసారి పొంగిపోయింది. కాని మరుక్షణంలో నాలో నిరాశ, నాకూ రాధకు అంతరాయాల్లోని విలువలు నా ఉద్వేగాన్ని కృంగదీశాయి. ఈనాడు రాధ నాకు అందనిపుష్పం. రాధ ఏ డాక్టరునో, ఇంజనీరునో పెళ్ళి చేసుకుంటుంది. ఆమె జీవితమంతా సంతోషంతో నిండి వుంటుంది. వారిద్దరు పిక్చర్లకు వెళ్తారు, షాపింగ్‌కు వెళ్తారు. డిన్నర్లు చేసుకుంటారు. కలసి ఒకే కంచంలో తింటారు. ఇద్దరూ రేడియో వింటారు. ఆమె జీవితంలో ఏ లోపంవుండదు ఆమె అదృష్టం లోకంలో ఏ కొద్దిమందికో మాత్రం వుంటుంది.

(తరువాయి 20 వ పేజి)

యింటి ముందు ఆగింది. యిద్దరూ లోపలకు నడిచారు. ట్రిన్...ట్రిన్! ఫోను మ్రోగింది.

రిసీవ్ చేశాడు.

"డాక్టర్... 19 వ వార్డు కేసు సీరియస్"

"వస్తున్నా!" ఫోను పెట్టేశాడు.

"బ్రదర్! నువ్వు ఇక్కడే ఉండు వస్తా!"

"నేను వస్తా డాక్టర్!

"సరే!" కారు కదిలింది.

డాక్టర్ పురుషోత్తం హడావుడిగా ఆపరేషన్ థియేటర్ లోనికి ప్రవేశించాడు. ఆమె ముఖంలోకి చూశాడు. తల దించుకున్నాడు, రామం తలుపుల వద్ద నుంచొని చూస్తున్నాడు అతన్ని చూశాడు. జాలి కలిగింది. అయినా ...ఆశ రగిలింది.

చెయ్యి పట్టుకు చూశాడు. పెట్రోలు అయి పోయిన కారు లాగ నాడి ఆడటం లేదు. వదిలేశాడు. మంచం మీద పడింది. ప్రక్క గదిలో నుండి పాప కెవ్వుమన్న కేక వినపడింది.

---

## * రాధ *

(14 వ పేజి తరువాయి)

రాధ జీవితం చిలవలూ, పలవలూ తొడిగి నిత్యనూతనంగా చిగురిస్తూ వుంటుంది నా జీవితం అంత మోడుగా ఉంటుంది. నా కోసం తాపత్రయ పడటానికి ఎవ్వరూ వుండరు. నేను తాపత్రయ పడటానికి ఎవ్వరూ ఉండరు.

ఆ ఎండల్లో రాధ పెళ్ళని విన్నాను. అంతే! ఆ వూళ్ళో వుండలేక పోయాను.

రాధకు ఎంతదూరం వెళ్ళగలనో అంత దూరం వెళ్ళి పోయాను. ఒడుకు దుడుకు లేకుండా నిత్యావసరాలకు లోటు లేకుండా నా జీవితం మరుపురాని-బాధగా గడచి పోసాగింది. కాని నా జీవితం యిలా నిస్సారంగా ప్రవహించడానికి కారణం రాధ.

ఆభావన ఈనాటివరకు నానుండి తొలగి పోలేదు. రాధ జీవితమంతా నా ఉసురుతో గడుస్తుంది. తప్పదు.

ఆరాధే!

ట్రైన్ స్పీడు క్రమ క్రమంగా తగ్గసాగింది స్టేషన్ దగ్గరవుతోంది.

రాధ వైపు చూశాను.

'మీరు...'

'మిమ్మల్ని గుర్తించాను' అంది. రాధ.

"ప్రస్తుతం ఎక్కడ వుంటున్నారు?"

"విజయవాడలో"

"ఎక్కడ?"

"మునపటి ఇంట్లోనే"

"వెంకటారావ్ ఏంచేస్తున్నాడు?"

"రీడర్ గా పనిచేస్తున్నాడు"

స్టేషన్ లో బండి ఆగింది.

"ఎక్కడ?"

"యం. పిలో"

బండిదిగి ప్లాట్ ఫారమ్ మీద నుంచున్నాను. ఎన్నో మాట్లాడాలని అనుకుంటున్నాను. కాని నోరు పెగల్చుకుని ఒక్కమాట కూడా రావడంలేదు.


'మీ వారేం చేస్తుంటారు.?'

రాధ నవ్వింది.

'నాకు పెళ్ళి కాలేదు.' అంది

రైలు కూత కూసి కదిలింది.

రాధను ఆ క్షణంలో ఎన్నో ప్రశ్నలడగాలనిపించింది. కాని అడగలేక పోయాను. అలానే ప్లాట్ ఫారం మీద నిలబడి పోయాను.



---

## ఓ ప్రభూ!

ఓ ప్రభూ! నీ చూపు
మరలించు నావైపు
ఒకమారు చల్లగా
అమృతంపు జల్లుగా.

నీ కనులు నా కనులు
ఏకమైతే చాలు
నిమిషమున సగమైన
నా కదియె పదివేలు

నీ కనులలో వికచ
నీలోత్పల ద్యుతులు
నాకనుల నానంద
జనితాశ్రు బిందువులు.

నీ కనుల కరుణార్ద్ర
దరహాస చంద్రికలు
నా కనులలో వినయ
సంతోష వీచికలు

నీ కనులలో విశ్వ
సౌందర్య దీధితులు
నా కనుల నెనలేని
పారవశ్యపు తెరలు

నీ కనుల నజ్ఞాత
గంభీర భావాలు
నాకనుల శైశవ
స్నిగ్ధ సంకోచాలు

నీ కనులు నా కనులు
ఏకమయ్యే క్షణము
చీకటులువిడి వెలుగు
విరియబూయును మనము

ఓ ప్రభూ నీచూపు
మరలించు నావైపు
ఒకమారు చల్లగా
అమృతంపు జల్లుగా.

—చందూ